ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 08.09.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

**1.**మూడు దేశాల పర్యటనలో భాగంగా విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఈరోజు సౌదీ అరేబియా చేరుకున్నారు.

2.జమ్ముకశ్మీర్ లో తొలిదశ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది.

3.కరువు పీడిత జింబాబ్వే, జాంబియా, మలావీ దేశాలకు భారత్ మానవతా సాయాన్ని అందించింది.

4. బెలారస్ టెన్నిస్ క్రీడాకారిని అరీనా సబలెంకా యూఎస్ ఓపెన్ మహిళల టైటిల్ గెలుచుకున్నారు.

**REV -JAISHANKAR - RIYADH BERLIN GENEVA**

విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ రెండు రోజుల పర్యటన కోసం ఈరోజు సౌదీ అరేబియాలోని రియాద్ చేరుకున్నారు. తనకు స్వాగతం పలికినందుకు ప్రొటోకాల్ వ్యవహారాల డిప్యూటీ మంత్రి అబ్దుల్ మజీద్ అల్ స్మారీకి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. రెండు రోజుల పర్యటనలో తొలి భారత్-గల్ఫ్ సహకార మండలి -జిసిసి విదేశాంగ మంత్రుల సమావేశంలో జైశంకర్ పాల్గొంటారు. రెండు రోజుల పర్యటనలో ఆయన జిసిసి సభ్య దేశాలకు చెందిన విదేశాంగ మంత్రులతో కూడా ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహిస్తారు. GCC భారత్ కు ప్రధాన వ్యాపార భాగస్వామిగా ఉం ది.

విదేశాంగ మంత్రుల సమావేశం భారత్ - జిసిసి మధ్య వివిధ రంగాలలో సంస్థాగత సహకారాన్ని సమీక్షించడానికి ఒక అవకాశం కల్పిస్తుంది. డాక్టర్ జైశంకర్ మంగళవారం నుండి రెండు రోజుల పాటు జర్మనీలో పర్యటిస్తారు. జర్మనీలో విదేశాంగ మంత్రి పర్యటించడం ఇది మూడొవసారి. జర్మనీ- భారతదేశపు ప్రముఖ వాణిజ్య భాగస్వాములలో ను, అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిదారులలో ఒకటి గా ఉంది. పర్యటనలో భాగంగా విదేశాంగ మంత్రి- జర్మనీ ఫెడరల్ విదేశాంగ మంత్రితో పాటు, ఇతర మంత్రులను కలుసుకుంటారు , భారత్- జర్మనీల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షిస్తారు. ఆ తర్వాత డాక్టర్ జైశంకర్ ఈ నెల 12 నుంచి స్విట్జర్లాండ్‌లో అధికార పర్యటన జరిపేందుకు జెనీవా వెళతారు. స్విస్ విదేశాంగ మంత్రితో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తారు. అనంతరం అంతర్జాతీయ సంస్థల అధిపతులు, ప్రతినిధులతో సమావేశమవుతారు. జమ్మూ కాశ్మీర్లో శాసనసభ ఎన్నికలు పూర్తికాగానే పూర్తిస్థాయి రాష్ట్రం హోదా తిరిగి కల్పిస్తామని బిజెపి సీనియర్ నాయకుడు, కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు . జమ్ములో మాట్లాడుతూ మంత్రి జమ్మూ కాశ్మీర్లో త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలు - రాజ్యాంగం పరిధిలో మొదటిసారిగా జరుగుతున్నందువల్ల చారిత్రాత్మకమైనవని అన్నారు. మోడీ ప్రభుత్వం 370 అధికరణాన్ని రద్దు చేసిన తరువాత జరుగుతున్న తొలి ఎన్నికలు ఇవి.

NSD

**అబుదాబి క్రౌస్ ప్రిస్స్**

అబుదాబి క్రౌన్ ప్రిన్స్ షేక్ ఖలీద్ బిన్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ ఈ రోజు భారత్ లో తన అధికారిక పర్యటన ప్రారంభిస్తారు. పర్యటనలో భాగంగా ఆయన న్యూఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమవుతారు. యునెటెడ్ అరబ్ ఎమిరేట్స్, భారత్ ల మధ్య సంబంధాలను బలోపేతం చేయడం ఈ పర్యటన లక్ష్యం. షేక్ ఖలీద్ తో పాటు యూఏఈకి చెందిన ప్రముఖ ఆర్థిక సంస్థల భాగస్వాములు, మంత్రులు సీనియర్ అధికారులు ఉంటారు. పర్యటనలో భాగంగా షేక్ ఖలీద్ పలు ఇతర కార్యక్రమాలలో కూడా పాల్గొంటారు.

- NSD

**PREZ-NUAKHAI GREETINGS**

ఒడిశా రాష్ట్ర ప్రజలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వ్యవసాయ పండుగా నౌఖాయ్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో రైతుల పట్ల కృతజ్ఞత తెలిపే పండుగ ఇదని రాష్ట్రపతి చెప్పారు. అందరి జీవితాలు సుఖశాంతులతో ఉండాలని ముర్ము సోషల్ మీడియా వేదికగా ఆకాంక్షించారు.

NSD

**J&K-ELECTIONEERING**

జమ్మూ కశ్మీర్ లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. తొలిదశకు నామినేషన్లు పరిశీలన ఉపసంహరణ ప్రక్రియ పూర్తికావడంతో పాటు రెండో విడత అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ పత్రాల పరిశీలన పూర్తయింది. భారతీయ జనతా పార్టీ తమ అభ్యర్థికి మద్దతుగా ప్రచారాన్ని ప్రారంభించింది. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈ రోజు రాంబన్, బనిహాల్ లలో బహిరంగ ర్యాలీలలో పాల్గొంటారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లోక్ సభలో ప్రతిపక్ష నాయకులు

రాహుల్ గాంధీ ఇది వరకే కశ్మీర్ ను సందర్శించారు. నిన్న హోం మంత్రి అమిత్ షా పలోరా ప్రాంతంలో భారీ ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ నెల 18న తొలి దశ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా బీజేపీ సీనియర్ నాయకులు ప్రచారంలో పాల్గొననున్నారు. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, నితిన్ గడ్కరి, మనోహర్ లాల్ ఖట్టర్, కిషన్ రెడ్డి తదితరులు ప్రచారం నిర్వహిస్తారు. ఇదిలా ఉండగా రెండోదశ ఓటింగ్ ఈ నెల 25న జరగనుంది. మూడో దశ ఎన్నికలు అక్టోబర్ 1న నిర్వహిస్తారు. అక్టోబర్ 8న ఫలితాలు వెల్లడిస్తారు.

NSD

**FOOD AID – AFRICA**

ఆఫ్రికా దేశాలైన జింబాబ్వే, జాంబియా, మలావీ, దేశాలకు భారత్ మానవతా సాయాన్ని అందించింది. నిన్న నావా శేవా పోర్టు నుండి వెయ్యి మెట్రిక్ టన్నుల సామాగ్రిని జింబాబ్వేకు తరలించినట్లు విదేశీ వ్యవహారాల శాఖ సోషల్ మీడియాలో పేర్కొంది. 1300 మెట్రిక్ టన్నుల సామాగ్రిని జాంబియాకు అలాగే 1000 మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను మలావీ లోని కరువు పీడిత ప్రాంతాలకు భారత్ అందించింది. ఆయా ప్రాంతాల ప్రజల కనీస ఆహార అవసరాలను తీర్చేందుకు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ఈ సహాయం అందించినట్లు విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది.  ఈ దేశాలలో ఎల్ నినో కరువు కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో భారత్ ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

NSD

## INTERNATIONAL LITERACY DAY

ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం జరుపుకుంటున్నారు. వ్యక్తులకు సమాజానికి అక్షరాస్యత వల్ల కలిగే లాభాలను గుర్తు చేసుకుంటూ సెప్టెంబర్ 8న ఏటా అక్షరాస్యత దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ ఏడాది బహుభాషా విద్యను ప్రోత్సాహించడం: పరస్పర సహకారానికి, శాంతికి అక్షరాస్యత అనే ఇతి వృత్తాన్ని ఎంచుకున్నారు. నిన్న స్పెక్ట్రమ్ ఆఫ్ లిటరసి పేరుతో భారత పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించింది. జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులు మేధావులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో విభిన్న వర్గాల వారికి అక్షరాస్యత అందించడంపై చర్చించారు.

NSD

## ITALIAN PM

ఉక్రెయిన్ వివాదాన్ని పరిష్కరించడంలో భారత్, చైనా వంటి దేశాలు కీలక పాత్ర పోషిస్తాయని ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోని అన్నారు. రష్యా, ఉక్రెయిన్ వివాదాన్ని పరిష్కరించడంలో భారత్ చేస్తోన్న కృషి మరవలేనిదని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్న 48 గంటల్లో జార్జియా ప్రధాని ఈ మేరకు పేర్కొన్నారు. ఇటలీ ఆంబ్రో సెట్టి ఫోరమ్ లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీని కలుసుకున్న సందర్భంగా ఆమె ఈ మేరకు వ్యాఖ్యానించారు.

- NSD

**REV LUCKNOW COLLAPSE**

లక్నో ట్రాన్స్ పోర్ట్ నగర్ ప్రాంతంలో హర్మిలాప్ అనే భవంతి నిన్న కూలింది. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఎనిమిదికి చేరింది. ఈరోజు శిథిలాల మధ్య మరో మూడు మృతదేహాలను వెలికితీశారు. గాయపడ్డ 28 మందిని వివిధ ఆస్పత్రుల్లో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. రెస్క్యూ ఆపరేషన్‌లో భాగంగా నిన్న ఐదు మృతదేహాలను వెలికి తీశారు. జాతీయ, రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు, స్థానిక పోలీసులు, అధికారులు సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు.

NSD

## REV. IMD-WEATHER

ఈరోజు కోస్తా ఆంధ్ర ప్రదేశ్ , యానాంలో- అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ ( IMD) హెచ్చరించింది. రా నున్న వారం రోజుల్లో అస్సాం , మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర మధ్యప్రదేశ్‌లలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. కేరళ , మాహే, కోస్తా ఆంధ్ర ప్రదేశ్ , యానాం, దక్షిణ, కోస్తా కర్ణాటకలో కూడా రా నున్న 4-5 రోజులలో భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. అలాగే ఢిల్లీ-ఎన్‌సిఆర్‌తో సహా దేశంలోని పశ్చిమ , మధ్య ప్రాంతాల్లో ఈ వారంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలియజేసింది.

NSD

## టెన్నిస్

టెన్నిస్ యూఎస్ ఓపెన్ పోటీల ఫైనల్లో రెండో సీడ్ బెలారస్ క్రీడాకారిణి అరీనా సబలెంక, జెస్సికా పెగులాపై వరస సెట్లలో గెలుపొందారు. ఈ విజయంతో ఆమె ఖాతాలో తొలి యూఎస్ ఓపెన్ టైటిల్ చేరింది. సబలెంకకు ఇది మూడవ గ్రాండ్ స్లామ్ టైటిల్ కాగా ఆస్ట్రేలియన్ ఓపెన్ లో సబలెంక ఇంతవరకు రెండు గ్రాండ్ స్లామ్ టైటిల్లను గెలుచుకున్నారు

- NSD

**RASHTRIYA POSHAN MAAH**:

దేశవ్యాప్తంగా ప్రస్తుతం అమలవుతున్న ఏడవ రాష్ట్రీయ పోషణ మాసవాల్లో భాగంగా ఇంతవరకు కోటి 37 లక్షల కార్యక్రమాలను నిర్వహించారు . ఈ నెల ఒకటవ తేదీన ప్రారంభమైన పోషణ మాస ఉత్సవాలు ఈనెల 30వ తేదీ వరకు కొనసాగుతాయి . నెలరోజుల ఈ కార్యక్రమాన్ని గుజరాత్ నుంచి ప్రారంభించారు. రక్తహీనత పెరుగుదల పర్యవేక్షణ పోషకాహారం పోషన్ బి పదాయి భి నినాదం అమలుతో పాటు , దేశవ్యాప్తంగా పోషణ పరిపాలన వ్యవస్థకు - సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో సహ , అనేక అంశాలపై ఈ మాసోత్సవాలు నిర్వహిస్తున్నారు. వీటితో పాటు - ఏక్ పేడ్ మా కే నామ్ - అనే కార్యక్రమం ద్వారా, 13 లక్షల 95 వేల అంగన్వాడి కేంద్రాల్లో మొక్కల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నారు . ఇంతవరకు 39 లక్షలకు పైగా కార్యక్రమాలను రక్తహీనతపై నిర్వహించారని - మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ చెప్పింది. బీహార్ , మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్, ఆంధ్ర ప్రదేశ్, ఉత్తరప్రదేశ్లో - ఈ ప్రచారం ఉధృతమైన స్థాయిలో జరుగుతోందని మంత్రిత్వశాఖ తెలియజేసింది.

NSD

**SANJIO** **DP-I**

**08.09.2024**

**REV -JAISHANKAR - RIYADH BERLIN GENEVA**

**External Affairs Minister Dr S Jaishankar today arrived to Riyadh, Saudi Arabia on a two day visit. He thanked Deputy Minister for Protocol Affairs Abdulmajeed Al Smari for the warm reception in Riyadh. During the two-day visit, Dr Jaishankar will take part in the First India-Gulf Cooperation Council (GCC) Foreign Ministers' Meeting. He is also expected to hold bilateral meetings with Foreign Ministers from GCC member countries.**

The GCC region has emerged as a major trading partner for India and is home to a large Indian expatriate community, numbering around 8.9 million. The Foreign Ministers meeting will be an opportunity to review and deepen institutional cooperation between India and the GCC across various sectors.

On the second leg of the visit, Dr Jaishankar will travel to Berlin, Germany for a two-day visit from Tuesday. This will be his third bilateral visit to Berlin. Both India and Germany share a robust Strategic Partnership and Germany is one of India's prominent trading partners and among the largest Foreign Direct Investors. During the visit, the External Affairs Minister will meet German Federal Foreign Minister as well as the leadership and other Ministers from the German government with an objective to review the entire gamut of bilateral relations between India and Germany.

Dr Jaishankar will thereafter travel to Geneva, Switzerland for an official visit from 12th of this month. Geneva is home to a large number of UN bodies and international organizations. During the visit, the External Affairs Minister will meet with heads and representatives of international organizations with whom India is actively engaged. He will also meet Swiss Foreign Minister to review the close partnership between the two countries and explore avenues to enhance the bilateral relationship further.

**<><>Anupam/Pallavi/1103 hrs**

Abu Dhabi's Crown Prince, Sheikh Khaled bin Mohamed bin Zayed Al Nahyan will embark on an official visit to India beginning today. During the visit, the crown prince will meet with Prime Minister Narendra Modi in New Delhi.

The visit aims to further strengthen the already robust ties between the United Arab Emirates and India. Sheikh Khaled will be accompanied by a high-level delegation, including ministers, senior officials, business leaders, and prominent economic partners from the UAE. During his stay, the Crown Prince is scheduled to engage in discussions with senior officials in India. In addition to high-level meetings, Sheikh Khaled will participate in several activities that showcase the strong economic and cultural bonds shared by the UAE and India.

**SHUKLA MP-I 08.09.2024**

## INTERNATIONAL LITERACY DAY

Today is International Literacy Day. This Day is celebrated on the 8th of September every year to remind everyone of the importance of literacy for individuals, communities and societies. This year the theme for International Literacy Day is "Promoting multilingual education: Literacy for mutual understanding and peace". Department of School Education & Literacy, Government of India, organazed International Conference "Spectrum of Literacy" on the eve of International Literacy Day yesterday. The conference was aimed at providing a platform to explore the diverse aspects of literacy in today's world, engaging both national and international experts in meaningful discussions.

**Various Sources/0732**

**SHUKLA MP-I 08.09.2024**

## INTERNATIONAL LITERACY DAY

Today is International Literacy Day. This Day is celebrated on the 8th of September every year to remind everyone of the importance of literacy for individuals, communities and societies. This year the theme for International Literacy Day is "Promoting multilingual education: Literacy for mutual understanding and peace". Department of School Education & Literacy, Government of India, organazed International Conference "Spectrum of Literacy" on the eve of International Literacy Day yesterday. The conference was aimed at providing a platform to explore the diverse aspects of literacy in today's world, engaging both national and international experts in meaningful discussions.

**Various Sources/0732**

**SANJIO : SAPNA DP-I 08.09.2024**
**J&K-ELECTIONEERING**

With the completion of nomination and withdrawal process for the first phase and completion of scrutiny of papers for the second phase of assembly polls, the electioneering in Jammu and Kashmir has picked up pace. The Bharatiya Janata Party (BJP) has launched an aggressive campaign to support its Assembly Election candidates. Our Correspondent reported that the Defence Minister Rajnath Singh will address public rallies in Ramban and Banihal today. So far, two national leaders, Union Home Minister Amit Shah and Leader of Opposition in Lok Sabha Rahul Gandhi have visited Jammu and Kashmir. Yesterday, Union Home Minister Amit Shah addressed a massive rally in Paloura area of Jammu, where, hundreds of people gathered to hear him speak. Shah emphasized the government's commitment to development and national security, drawing enthusiastic responses from the crowd. In the coming week more national leaders are expected to canvass in the Union Territory. With the first phase of the Assembly elections scheduled for 18th of this month, other prominent leaders including Prime Minister Narendra Modi, BJP President J.P Nadda, Union Ministers Shivraj Singh Chouhan, Nitin Gadkari, Manohar Lal Khattar, G. Kishan Reddy, and others are expected to hit the campaign trail in the coming days.

The second phase of voting will take place on September 25, followed by the third on October 1. The results will be declared on October 8.

**N. GULSHAN RAINA/JAMMU/MAIL/1134 HRS**

**SHUKLA:ANJALI MP-I 08.09.2024**
**MS LAKSHMI/HYDERABAD/MAIL/0705**

**SHUKLA MP-I 08.09.2024**
**REV. IMD-WEATHER**

India Meteorological Department (IMD) has issued a warning for very heavy to extremely heavy rainfall over Western, Eastern and Southern parts of the country. The IMD said that Coastal Andhra Pradesh and Yanam is expected to witness extremely heavy rainfall today. The weather agency forecast very heavy rainfall over Madhya Maharashtra, Telangana and Odisha till tomorrow. Parts of Assam, Manipur,Tripura, Madhya Pradesh, Chhattisgarh, Konkan, Goa, Vidharbha, Coastal Karnataka and East Uttar Pradesh are also likely to witness heavy rainfall during next week.

**ABHISHEK/0701**
**SHUKLA MP-I 08.09.2024**
**FOOD AID - AFRICA**

India has sent humanitarian aid to three African countries - Zimbabwe, Zambia, and Malawi to help address the food security needs of people in drought-affected regions.

In a social media post, the External Affairs Ministry announced that a consignment of 1,000 metric tons of rice departed from Nhava Sheva Port for Zimbabwe yesterday.

India also dispatched a shipment of 1,300 metric tons of maize as humanitarian assistance to Zambia. According to the Ministry, this aid will help meet the food and nutritional needs of the Zambian people.

Additionally, 1,000 metric tons of rice have been sent to drought-affected Malawi. The Ministry highlighted that this humanitarian assistance aims to address the severe drought caused by the El Niño phenomenon.

**MANIK/CB/SUPARNA/0700**
**SANJIO DP-I**
**08.09.2024**

**PREZ-NUAKHAI GREETINGS**

President Droupadi Murmu today extended greetings to the citizens, especially the people of Odisha on the occasion of an agricultural festival Nuakhai. In a social media post, the President said that this festival is an occasion to express gratitude to the farmers of the country. The President wished that this festival brings happiness and prosperity in everyone's life.

**<><>Abhishek/Pallavi/1105 hrs**